క్లుప్తంగా

అభిషేక్ రాజు చిత్రపటానికి నివాళి

నల్లగొండటౌన్: కోవిడ్ సమయంలో విధులు నిర్వహిస్తూ మృతి చెందిన డాక్టర్ అభిషేక్ రాజు కుటుంబ సభ్యులను మంగళవారం ఐఎంఎ అధ్యక్షురాలు అనితా రాణి పరామర్శించారు. ఈ సందర్భంగా అభిషేక్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనితారాణి మాట్లాడుతూ అభిషేక్ రాజు కుటుంబ సభ్యులు ఏ అవసరం ఉన్నా ఐఎంఎ అసోసియేషన్‌ను సంప్రదించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు ఎ.వి. శ్రీనివాసరావు, సీహెచ్. పుల్లారావు, పీవీఎస్. మూర్తి, వినోద్‌కుమార్ పాల్గొన్నారు.

నేడు మెటీరియల్ పంపిణీ

మర్రిగూడ: మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి బుధవారం స్టడీ మెటీరియల్ అందజేయనున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.శివస్వరూపరాణి మంగళవారం తెలిపారు. విద్యార్థులందరూ తప్పక హాజరుకావాలి కోరారు.

బాధ్యతల స్వీకరణ


శివతేజ, ఎస్ఐ

కేతేపల్లి: కేతేపల్లి ఎస్ఐగా ఎ.శివతేజ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎస్ఐగా పనిచేస్తున్న శ్రీకాంత్‌గౌడ్ నల్లగొండ వీఆర్‌కు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో మిర్యాలగూడ 1–టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న శివతేజ బదిలీపై కేతేపల్లికి వచ్చారు. ఎస్ఐ శివతేజను పలువురు మండల నాయకులు, పోలీసు సిబ్బంది శాలువాతో సన్మానించారు.

వ్యర్థాలను పారబోస్తున్న ట్యాంకర్ పట్టివేత

చిట్యాల: మండలంలోని గుండ్రాంపల్లి గ్రామ శివారులో జాతీయ రహదారి పక్కన గల పటాన్ చెరువులో సోమవారం రాత్రి ట్యాంకర్‌లో వ్యర్థ రసాయనాలు తీసుకువచ్చి పారబోస్తుండగా ఆ గ్రామానికి చెందిన సీపీఐ నాయకులు పట్టుకుని పోలీసులకు సమాచారం అందించి అప్పగించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కమిటీ సభ్యుడు బొడిగె సైదులు గౌడ్ మాట్లాడుతూ వ్యర్థ రసాయనాలను వదిలి వెళుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి జిల్లా సత్యం తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి

నల్లగొండ రూరల్: ఉపాధి హామీ పథకానికి బడ్జెట్‌లో నిధులు పెంచాలని కోరుతూ మంగళవారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నల్లగొండ తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో కార్మిక సంఘం మండల అధ్యక్షుడు అంజయ్య, కార్యదర్శి గోలి నరసింహ, పట్టణ అధ్యక్షుడు యాదయ్య, శ్రీనివాస్, చంద్రయ్య, కవిత తదితరులు ఉన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

నార్కట్‌పల్లి: పీఆర్‌టీయూ తెలంగాణ యూనియన్ నార్కట్‌పల్లి మండల నూతన కమిటీని జిల్లా అధ్యక్షుడు చిలుముల బాల్‌రెడ్డి అధ్యక్షతన మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల గౌరవ అధ్యక్షుడిగా గురజాల నరేందర్, మండల అధ్యక్షుడిగా చింత యాదగిరి, ఉపాధ్యక్షుడిగా శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా జూలకంటి మధుసూదన్‌రెడ్డి, సహాయ కార్యదర్శిగా చెరుపల్లి శ్రీనివాస్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షుడు కందిమళ్ళ కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి కొడదల శంకర్, జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు ఆదిమళ్ళ మణిరాజు, సీహెచ్ కళాంగాచారి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత యోగా శిక్షణ

చిట్యాల: యోగాతో జీవితం ఆనందమయంగా మారుతుందని యోగా గురువు భిక్షమయ్య గురూజీ అన్నారు. చిట్యాలలో శ్రీ సత్యసాయి ధాన్య మండలి ఆధ్వర్యంలో రెండు రోజులుగా జరుగుతున్న అంతర్ముఖ యోగా ఉచిత శిక్షణ ముగింపు తరగతుల కార్యక్రమంలో మంగళవారం ఆయన పాల్గొని మాట్లాడారు. శిక్షణ పొందిన వారిలో అవసరమైన వారికి ఆయుర్వేద మందులను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో యోగా శిక్షకులు సంపత్, బాపురెడ్డి, ఇస్మాయిల్, శ్రీకాంత్, మల్లికార్జున్, కుర్రె రవి, రేగొండ వేణుమాధవ్, కూరెళ్ళ యాదయ్య, సాల్వేరు బాలరాజు పాల్గొన్నారు.

వట్టిమర్తిలో గ్రామసభ

చిట్యాల: వట్టిమర్తి గ్రామ పరిధిలో బ్రాహ్మణవెల్లెంల ఉదయ సముద్రం ప్రాజెక్టు కాల్వ పొడిగింపులో కోల్పోనున్న భూములపై మంగళవారం ఆ గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో నల్లగొండ ఆర్డీఓ రవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాల్వ పొడిగింపు అలైన్‌మెంట్‌ను పరిశీలించారు. గ్రామసభలో పలువురు రైతులు మాట్లాడుతూ కాల్వ పొడిగింపులో కోల్పోతున్న భూములకు బహిరంగ మార్కెట్ ప్రకారం పరిహారం చెల్లించాలని కోరారు. కాల్వ పొడిగింపు అలైన్‌మెంట్ మార్చాలని మరికొందరు రైతులు అధికారులను కోరారు. తహసీల్దార్ దశరథ, ఇరిగేషన్ అధికారులు, సర్వేయర్లు, రైతులు పాల్గొన్నారు.


కాల్వ మ్యాప్‌ను పరిశీలిస్తున్న ఆర్డీఓ రవి

బైపాస్ నుంచే బస్సుల రాకపోకలు

- రాత్రి వేళల్లో నకిరేకల్ పట్టణంలోకి రాని ఆర్టీసీ బస్సులు
- బస్టాండ్ ఉన్నా లేనట్లే!
- ప్రయాణికులకు తప్పని తిప్పలు


నకిరేకల్‌లోని ఆర్టీసీ బస్టాండ్

నకిరేకల్ : నియోజకవర్గ కేంద్రమైన నకిరేకల్ పట్టణ ప్రజలతోపాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు రాత్రి వేళ ప్రయాణించే సమయంలో అవస్థలు పడుతున్నారు. నకిరేకల్‌తోపాటు శాలిగౌరారం మండల ప్రజలు హైదరాబాద్, ఇతర దూర ప్రాంతాలనుంచి రావాలంటే ఇబ్బందులు తప్పడం లేదు. నకిరేకల్ పట్టణంలో సుమారు 35వేలకు పైగా జనాభా ఉన్నారు. ఇక్కడి ప్రజలు నిత్యం హైదరాబాద్, ఖమ్మం, విజయవాడలకు రాకపోకలు సాగిస్తుంటారు. జాతీయ రహదారి విస్తరణలో భాగంగా నకిరేకల్‌లో బైపాస్ రోడ్డు నిర్మించారు. రాత్రి వేళలో ఆర్టీసీ బస్సులు నకిరేకల్ పట్టణంలోకి రాకుండా బైపాస్ నుంచే వెళ్తున్నాయి. రాత్రి వేళల్లో నకిరేకల్ నుంచి అత్యవసర పరిస్థితుల్లో హైదరాబాద్, నల్లగొండ, ఖమ్మం, కోదాడ, విజయవాడకు వెళ్లాలన్నా, తిరిగి అక్కడి నుంచి రావాలన్నా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి 7 గంటల నుంచి తెల్లవారుజామున 5 గంటల వరకు ఆయా ప్రాంతాల నుంచి నకిరేకల్ పట్టణంలోనికి బస్సులు రాకపోవడంతో 3 కిలోమీటర్ల దూరంలో ఉన్న బైపాస్ వద్ద దిగి నడుచుకుంటూ వస్తున్నారు. దీంతో ఆర్టీసీ బస్టాండ్ ఉన్నా లేనట్టేనని ప్రయాణికులు వాపోతున్నారు.

కాలినడకన ప్రయాణికులు..

నకిరేకల్ నుంచి ప్రజలు, వ్యాపారులు హైదరాబాద్‌కు అధికంగా రాకపోకలు సాగిస్తుంటారు. ఖమ్మం, మధిర, సత్తుపల్లి, భద్రాచలం, కొత్తగూడెం, కోదాడ, విజయవాడ, డిపోలకు చెందిన ఆర్టీసీ బస్సులు రాత్రి వేళలో నకిరేకల్‌లోనికి రావడం లేదు. నకిరేకల్ పట్టణ ప్రజలు వ్యాపారం, వైద్యంతో పాటు ఇతర అవసరాల నిమిత్తం ఎక్కువగా రాకపోకలు సాగిస్తుంటారు. కొంతకాలంగా హైదరాబాద్, విజయవాడ నుంచి వచ్చే బస్సులన్నీ కూడా రాత్రి వేళల్లో బైపాస్ నుంచి వెళ్లిపోతున్నాయి. ఉన్నత చదువుల కోసం తమ పిల్లలను హైదరాబాద్‌లో చదివిస్తున్న వారు తిరుగు ప్రయాణంలో బస్సులు లోనికి రాకపోవడంతో అర్ధరాత్రి కాలినడకన 3 కిలో మీటర్లు నడుచుకుంటూ తమ ఇంటికి చేరాల్సిన పరిస్థితి నెలకొంది. ఆర్టీసీ అధికారులు స్పందించి రాత్రి సమయంలో బస్సులు నకిరేకల్ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌కు వచ్చేలా చూడాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

బైపాస్ నుంచి నడుచుకుంటూ వస్తున్నాం



నకిరేకల్ నుంచి నిరంతరం హైదరాబాద్‌కు వెళ్తుంటాం. రాత్రి 7 గంటలు దాటితే హైదరాబాద్‌లోని ఎంజీబీఎస్‌లో ఖమ్మం, విజయవాడ, మధిర, సత్తుపల్లి, కొత్తగూడెం, సూర్యాపేట డిపోల బస్సులను ఎక్కేందుకు వెళ్తే నకిరేకల్‌లో స్టాప్ లేదు, లోనికి వెళ్ళమని చెబుతున్నారు. ఈ సమస్య కొంత కాలంగా ఎదురవుతోంది. ఒకవేళ తప్పని పరిస్థితుల్లో బస్సు ఎక్కినా నకిరేకల్ బైపాస్ వద్ద దిగి పట్టణంలోనికి 3 కిలోమీటర్లు నడుచుకుంటూ మా ఇళ్లకు చేరుకుంటున్నాం.

– ఎండీ ఫయిామ్, ప్రయాణికుడు నకిరేకల్

మౌలిక వసతుల కల్పనే ప్రభుత్వ ధ్యేయం

- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం


చిట్యాల: బోయగుబ్బలో కల్వర్టు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

కట్టంగూర్: గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మంగళవారం కట్టంగూర్ మండలంలోని అయిటిపాముల గ్రామంలో ఎన్‌ఆర్‌జీఎస్ నిధులు రూ.30 లక్షలతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవనానికి, ఇస్మాయిల్‌పల్లి, ముత్యాలమ్మగూడెం, పరడ, పందెనపల్లి, ఈదులూరు, మునుకుంట్ల, కట్టంగూర్, బొల్లేపల్లి గ్రామాల్లో ఒక్కో గ్రామానికి ఎస్‌డీఎఫ్ నిధులు రూ.5లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్లకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరు గ్యారంటీల్లో భాగంగా మిగిలిన 4 గ్యారంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య, ఎంపీడీఓ పోరెళ్ల సునిత, ఎంపీఓ అథర్ ఫర్వేజ్, మాజీ జెడ్పీటీసీలు సుంకరబోయిన నర్సింహ, మాద యాదగిరి, వైస్ ఎంపీపీ గడుసు కోటిరెడ్డి, సర్పంచ్‌లు చెనగోని సతీష్, బెజవాడ సరోజన సైదులు, గడుసు అనితసుధీర్‌రెడ్డి, పుట్ట సృజనవెంకట్‌రెడ్డి, ఐతగోని నారాయణ, పులిగిళ్ల అంజయ్య, సుంకరబోయిన వెంకన్న, మేడ రేణుక, గద్దపాటి సీతమ్మరాములు, ఎంపీటీసీలు తవిడబోయిన భవాని, వల్లపు నాగలక్ష్మిశ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది సుక్కయ్య, మాజీ ఎంపీపీ కొండ లింగస్వామి, గడుసు శంకర్‌రెడ్డి, పెద్ది యాదగిరి, రెడ్డిపల్లి సాగర్ పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం

చిట్యాల: గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల మండలంలోని వట్టిమర్తిలో పది లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న డ్రైయినేజీ పనులకు మంగళవారం ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం యాదవ సంఘం భవనాన్ని ప్రారంభించారు. వనిపాకల గ్రామంలో ఐదు లక్షలతో, వెంబాయి గ్రామంలో పది లక్షలతో, తాళ్ళవెల్లెంలలో పది లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు, బోయగుబ్బ, మొగిలిదొరి గ్రామాల్లో పది లక్షల వ్యయంతో నిర్మించనున్న కల్వర్టుల పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చిట్యాల మండలానికి సాగునీటినందించే కాల్వల నిర్మాణాలను పూర్తి చేయిస్తానన్నారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్‌లు బుర్రి రవీందర్‌రెడ్డి, మేడి లింగమ్మ నర్సింహ, జనగాం రవీందర్‌గౌడ్, అద్దెల నర్సిరెడ్డి, అంతటి వెంకటేష్‌గౌడ్, జెడ్పీటీసీ సుంకరి ధనమ్మ యాదగిరిగౌడ్, ఎంపీటీసీలు వడ్డెపల్లి లక్ష్మయ్య, ఏళ్ళ ప్రభావతి సత్యనారాయణరెడ్డి, చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ నర్రా మోహన్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, కంచర్ల వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి

కేతేపల్లి: గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. కేతేపల్లి, కొర్లపహాడ్, చీకటిగూడెం గ్రామాల్లో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీరోడ్ల పనులకు మంగళవారం రాత్రి ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు గడువులోగా ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతామని స్పష్టం చేశారు. ఎంపీపీ పెరుమాళ్ల శేఖర్, సర్పంచులు జటంగి ముత్తమ్మ, ఎడ్ల పార్వతమ్మ, కోట వెంకటేశ్వరావు, ఎంపీటీసీలు బొజ్జ సుందర్, ఎడ్ల సంధ్యప్రవీణ్, మాజీ ఎంపీపీ గుత్త మంజుల మాధవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కె.శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

నల్లగొండ: జిల్లా పంచాయతీరాజ్ ఎస్సీ, ఎస్టీ యూనియన్ ఆధ్వర్యంలో రూపొందించిన 2024 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను మంగళవారం జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి జిల్లా పరిషత్ కార్యాలయంలో ఆవిష్కరించారు. జెడ్పీ సీఈఓ ఎస్.ప్రేమ్‌కరణ్‌రెడ్డి, భూమయ్య, ముజీబుద్దీన్, కె.రాంబాబు, కె.నరేందర్‌రెడ్డి, చలపతి, సోమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

త్యాగరాజ స్వామి ఆరాధనోత్సవం

రామగిరి(నల్లగొండ): త్యాగరాజ స్వామి 177వ ఆరాధనోత్సవాన్ని మంగళవారం స్థానిక సీతారామ చంద్రస్వామి ఆలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్య సిస్టర్స్ కోమలి వినోద్, అవనిజ సతీష్, ఎన్‌సీ పద్మ త్యాగరాజ పంచరత్న కీర్తనలు ఆలపించారు. కార్యక్రమంలో అన్నమాచార్య సంకీర్తన సమితి నిర్వాహకులు డాక్టర్ పురుషోత్తమాచారి, ఉత్సవ సమితి అధ్యక్షుడు జనార్దనాచారి, అనంతాచారి, లక్ష్మీనాథ్ శ్రీ వాత్సవ్, శ్రీవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు భగవద్గీత పోటీలు

నకిరేకల్ : విశ్వ హిందూ పరిషత్ మాతృశక్తి ఆధ్వర్యంలో నకిరేకల్‌లోని గీతా మందిరంలో మంగళవారం విద్యార్థులకు భగవద్గీత కంఠస్థ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో స్థానిక ఎస్పీఆర్, శ్రీ చైతన్య, న్యూవిజన్, నారాయణ పాఠశాలల విద్యార్థులు పాల్గొని భగవద్గీత కీర్తనలు ఆలపించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. గీతా మందిర అధ్యక్షుడు పబ్బతి వెంకన్న, ఉప్పల రమేష్, నిర్వాహకులు ఉమేష్ త్రివేద్, శివకోటి, నీలకంఠం, వీర్లపాటి జయమ్మ, వసంత పాల్గొన్నారు.

సర్పంచ్‌కు సన్మానం

మర్రిగూడ: దామెరభీమనపల్లి సర్పంచ్ కుంభం శ్రీనివాస్‌రెడ్డిని గ్రామస్తులు మంగళవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో శాలువా కప్పి సన్మానించారు. టీడీపీ మండల అధ్యక్షుడు దోమల వెంకన్నయాదవ్, కొండూరు శేఖర్, జంపాల దయాకర్, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వ్యాధులను నియంత్రించాలి

కనగల్: మండల పరిధిలోని గడ్డంవారి యడవల్లి గ్రామంలో వ్యాధులను నియంత్రించాలని కోరుతూ ఆ గ్రామ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అనిమల్ల కొండల్‌రావుకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ప్రజలకు కాళ్ల వాపులు, కీళ్ల నొప్పులు, ముఖం నల్లబడడం, చలి జ్వరం మొదలైన వ్యాధులు వస్తున్నాయని తెలిపారు. వినతిపత్రం అందజేసినవారిలో యూత్ గౌరవాధ్యక్షుడు దోటి సైదులు, యూత్ ఫౌండర్ కొర్వి శ్రీనివాస్, సభ్యులు కట్ట హరిబాబు, శేఖర్, రుద్రాక్ష నాగరాజు ఉన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణ కాంగ్రెస్‌తోనే సాధ్యం

- తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్


భైరవునిబండ గ్రామంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మందుల సామేల్

శాలిగౌరారం: కాంగ్రెస్ పాలనతోనే ప్రజాస్వామ్య పరిరక్షణ సాధ్యమని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మండలంలోని మనిమద్దె, భైరవునిబండ, శాలిగౌరారం, ఆకారం గ్రామాల్లో మంగళవారం ఆయన పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. మనిమద్దెలో కాంగ్రెస్ పార్టీ జెండా దిమ్మెను ఆవిష్కరించి జెండా ఎగురవేశారు. అనంతరం భైరవునిబండ గ్రామంలో మన ఊరు–మనబడి కార్యక్రమంలో భాగంగా రూ.1.30 కోట్ల వ్యయంతో ప్రాథమిక, ఉన్నత పాఠశాలల చుట్టూ నిర్మించిన ప్రహరీ, వంటగదులు, టాయిలెట్స్‌లను ప్రారంభించి డైనింగ్‌హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో కల్యాణలక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఆకారం గ్రామంలో ఆరోగ్య ఉపకేంద్రం భవన నిర్మాణ పనుల శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన సభల్లో ఆయన మాట్లాడారు. మండలంలోని ఐదు గ్రామాలకు సాగునీరందించే అసిఫ్‌నహర్ కాలువ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేయడమే తన లక్ష్యమన్నారు. ఆయా కార్యక్రమాల్లో జెడ్పీటీసీ ఎర్ర రణీల, సర్పంచ్‌లు దండ రేణుకఅశోక్‌రెడ్డి, బండారు మల్లయ్య, షేక్ ఇంతియాజ్, ఎంపీటీసీలు నోముల జనార్దన్, వలిశెట్టి చంద్రకళ, తహసీల్దార్ పాల్‌సింగ్, నీటిపారుదల శాఖ డీఈఈ సత్యనారాయణ, ఎంపీఓ సుధాకర్, ఎంఈఓ నాగయ్య, పీఆర్, ఇరిగేషన్ ఏఈలు భరత్, రాములు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కందాల సమరంరెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కోమటిరెడ్డి దిష్టిబొమ్మ దహనం


మంత్రి వెంకట్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీఆర్ఎస్వీ నాయకులు

నల్లగొండ టూటౌన్: యాదాద్రిభువనగిరి జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డిపై కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేయడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్వీ నాయకులు మంగళవారం నల్లగొండ పట్టణంలోని ఎన్జీ కాలేజీ వద్ద మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మరబోయిన నాగార్జున మాట్లాడుతూ ఆరు గ్యారంటీల అమలుపై అడిగితే జెడ్పీ చైర్మన్ సందీప్‌రెడ్డిపై కాంగ్రెస్ కార్యకర్తలతో దాడులు చేయించడం కోమటిరెడ్డికి తగదన్నారు. కేసీఆర్, కేటీఆర్‌పై మాట్లాడే నైతిక హక్కు మంత్రికి లేదన్నారు. సందీప్‌రెడ్డికి, కేటీఆర్‌కు మంత్రి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నాయకులు నోముల శంకర్‌యాదవ్, భాషబోయిన లింగస్వామి, క్రాంతికుమార్, గంట కిరణ్, గణేష్, శ్రీకాంత్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలతో భద్రత


మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి

నల్లగొండక్రైం: సీసీ కెమెరాలతో ప్రజల ఆస్తులకు భద్రత, భరోసా లభిస్తుందని నల్లగొండ డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి అన్నారు. మంగళవారం పానగల్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ అలవాటు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నల్లగొండ టూటౌన్ ఎస్ఐ నాగరాజు, ఎస్ఎంసీ చైర్మన్ ఇంతియాజ్, మల్‌రెడ్డి వెంకట్‌రెడ్డి, గుండెగోని యాదయ్య, కట్టా వెంకట్‌రెడ్డి, జెర్రిపోతుల యాదయ్య, అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు శ్రీకాంత్, ప్రసాద్, గణేష్ పాల్గొన్నారు.

జాతిపిత మహాత్మా గాంధీకి ఘన నివాళి


నల్లగొండ: గాంధీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న రేఖల భద్రాద్రి


నల్లగొండక్రైం : గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఏఎస్పీ హనుమంతరావు


మునుగోడు: గాంధీజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న గ్రామస్తులు

నల్లగొండ: గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి మంగళవారం పట్టణంలోని ఎఫ్‌సీఐ కాలనీలో ఏఐసీఎఫ్ ఉమ్మడి నల్లగొండ జిల్లా కన్వీనర్ రేకల భద్రాద్రి పూలమాల వేసి నివాళులర్పించారు. కట్ట మోజేష్, రాజేశ్వరి, నిషి, శ్రీవాణి, జై చంద్రరావు, జనార్దన్, వసంత కుమార్, యోహాను, ఇసాక్, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

గాంధీకి నివాళులర్పించిన జెడ్పీ చైర్మన్

మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా మంగళవారం జిల్లా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో గాంధీ చిత్రపటానికి జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి నివాళులర్పించారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ ఎస్.ప్రేమ్‌కరణ్‌రెడ్డి, భూమయ్య, ముజీబుద్దీన్, కె.రాంబాబు, కె.నరేందర్‌రెడ్డి, సీహెచ్.చలపతి, సోమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

మంత్రి కోమటిరెడ్డి నివాసంలో..

గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని పట్టణంలోని మంత్రి వెంకట్‌రెడ్డి నివాసంలో కాంగ్రెస్ నాయకులు గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, నల్లగొండ జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు నాంపల్లి భాగ్య, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ సూరెడ్డి సరస్వతి, లలిత, మందడి శ్రీనివాస్‌రెడ్డి, దేవుని వెంకన్న, బీరం కరుణాకర్‌రెడ్డి, పాశం నరేష్‌రెడ్డి, గాలి నాగరాజు, వీరబ్రహ్మానందరెడ్డి, మామిడి కార్తీక్, పాదం అనిల్, జహంగీర్ పాల్గొన్నారు.

నల్లగొండక్రైం : మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా ఎస్పీ కార్యాలయంలో మంగళవారం గాంధీ చిత్రపటానికి ఏఎస్పీ హనుమంతరావు పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో డీఎస్పీ విఠల్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, ఏఓ శ్రీనివాసులు, సీఐలు సూర్యానాయక్, శ్రీను, ఆర్ఐలు సంతోష్, నరేష్, ఆర్ఎస్ఐలు కళ్యాణ్, రాజీవ్, నాగరాజు, శ్రావణి, మమత తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : మహాత్మా గాంధీ వర్ధంతిని మంగళవారం నకిరేకల్‌లో వివిధ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. గాంధీ విగ్రహానికి దైద సుందరయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ చైర్మన్ దైద రవీందర్ పూలమాల వేసి నివాళులర్పించారు. యూసఫ్, అబ్దుల్ మాజీద్, మామిడికాయల నాగయ్య, వంటిపాక నక్షత్, చెనగోని రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా వాసవి, వనితా క్లబ్ ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతిని జరుపుకున్నారు. క్లబ్ ఇంటర్‌నేషనల్ ప్రోగాం కోఆర్డినేటర్ బ్రహ్మదేవర పద్మాకృష్ణమూర్తి వివిధ ప్రైవేటు, ప్రభుత్వ ఆస్పత్రిల్లో రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు బొల్లం శోభాకృష్ణమూర్తి, ప్రోగాం కోఆర్డినేటర్ ఉప్పల వెంకటరమణ, వాడకట్టు రాధకి, కందగట్ల భవాని, శ్రీలత, గర్రె రూన్సీ, వీర్లపాటి సంధ్య, తదితరులు పాల్గొన్నారు. ఆర్యవైశ్య సంఘ మండల, పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతిని జరుపుకున్నారు. మండల, పట్టణ అధ్యక్షులు బ్రహ్మదేవర రాంమోహన్, వీర్లపాటి నర్సింహారావు, కార్యదర్శులు గర్రె మురళి, బ్రహ్మదేవర రమేష్ పాల్గొన్నారు.

శాలిగౌరారం: మహాత్మాగాంధీ వర్ధంతిని మండల కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తావద్ద గాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కందాల సమరంరెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్, మాధారంకలాన్ ఎంపీటీసీ నోముల జనార్దన్ పాల్గొన్నారు.

మునుగోడు: గాంధీజీ వర్ధంతిని రత్తిపల్లి గ్రామంలో నిర్వహించారు. గాంధీజీ చిత్రపటానికి రత్తిపల్లి మాజీ సర్పంచ్ మాదగోని రాజేష్‌గౌడ్ పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం తిరుమల్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు శివర్ల వెంకన్న, జిట్టగోని మల్లేష్, రాసమల్ల రవి, రాసమళ్ల వెంకన్న, సతీష్, పున్నం నర్సింహ, పగిళ్ల శంకర్, బొమ్మగోని నర్సింహ, శంకర్ పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తాం


సోమోరిగూడెంలో పంచాయతీ భవనానికి శంకుస్థాపన చేస్తున్న జెడ్పీటీసీ పాశం రాంరెడ్డి

రామగిరి(నల్లగొండ): అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని తిప్పర్తి జెడ్పీటీసీ పాశం రాంరెడ్డి అన్నారు. తిప్పర్తి మండలంలో మంగళవారం జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. గడ్డి కొండారంలో నూతన గ్రామ పంచాయతీ భవనం, సర్వారంలో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్ర భవనాలు ప్రారంభించారు. మామిడాల, యాపలగూడెం, వెంకటాద్రిపాలెం, సోమోరిగూడెం గ్రామాల్లో గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణం, యర్రగడ్డలగూడెంలో మెటల్ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన పథకాలన్నింటినీ కచ్చితంగా అమలుచేసి తీరుతుందన్నారు. ఎంపీపీ నాగులవంచ విజయలక్ష్మిలింగారావు, డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డి, ఎంపీటీసీ ముత్తినేని అనూషనాగేశ్వరరావు, సర్పంచ్‌లు రజితవెంకన్న, ప్రవీణ్‌కుమార్, నాయకులు ముత్తినేని శ్యాంసుందర్, రవీందర్‌రెడ్డి, జూకూరి రమేష్, బద్దం సుధీర్, పల్లె ఎల్లయ్య పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత స్థాయిలో స్థిరపడాలి



మాట్లాడుతున్న డీఐఈఓ దస్రూనాయక్

రామగిరి(నల్లగొండ): విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయిలో స్థిరపడాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి దస్రూనాయక్ అన్నారు. నల్లగొండలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో మంగళవారం నిర్వహించిన వార్షికోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వన్‌టౌన్ సీఐ సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు ఐఏఎస్, ఐపీఎస్ లక్ష్యాలు పెట్టుకుని ఆ లక్ష్యం సాధించాలన్నారు. అనంతరం ఇంటర్ ప్రథమ సంవత్సరంలో మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థినులకు బహుమతులు అందజేశారు. కళాశాల ప్రధానాచార్యులు మునావర్ ఆమేనా అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమంలో డీఈసీ సభ్యులు భానునాయక్, నరేంద్రకుమార్, ఇస్మాయిల్, సుశ్రత్ జహాన్, విజయలక్ష్మి, లీలాదేవి, స్వామి, రామలింగయ్య, రమాదేవి, పెంటయ్య, జావిద్, గోవర్ధన్, జల్లెల శ్రీనివాస్, బొజ్జ కిరణ్, సైదులు నాయక్, అనిత, విజయభారతి, దేవామణి, రాణి, రవి, శంకర్, బాలునాయక్ , విజయభారతి పాల్గొన్నారు.

బెల్టు షాపులు నిర్వహిస్తే కేసులు తప్పవు

మునుగోడు: గ్రామాల్లో బెల్టు షాపుల ద్వారా మద్యం విక్రయిస్తే కేసులు తప్పవని మునుగోడు ఎస్ఐ సీహెచ్ వెంకటేశ్వర్లు హెచ్చరించారు. మునుగోడు మండలంలోని కొరటికల్ గ్రామంలో ఐత రాజు సత్తయ్య అనే వ్యక్తి బెల్టు దుకాణం ద్వారా మద్యం విక్రయిస్తుండగా సోమవారం రాత్రి పట్టుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఎవరైనా మద్యం విక్రయిస్తే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. సమాచారం అందించినవారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు.

కుష్టు వ్యాధిపై అవగాహన ర్యాలీ


మర్రిగూడ : విద్యార్థులతో కలిసి ర్యాలీలో పాల్గొన్న వైద్యులు, ఉపాధ్యాయులు

నకిరేకల్ : మండలంలోని ఓగోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం కుష్టువ్యాధిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం వైద్య సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. వైద్యాధికారిణి యోగస్వి, వైద్య సిబ్బంది, వరుసునంద, సుకన్య, రాపోలు రవి, నర్సింహాచారి పాల్గొన్నారు.

మర్రిగూడలో..

మర్రిగూడ: కుష్టు వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలని కోరుతూ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు నీరుడు అంజయ్య, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

నల్లగొండక్రైం: నల్లగొండ రైల్వే స్టేషన్ సమీపంలోని రాంనగర్ వెద్ద రైలు పట్టాలపై మంగళవారం గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందాడు. మృతుడి వయస్సు సుమారు 40సంవత్సరాలు ఉంటుందని, నీలం రంగు జీన్స్, నీలం రంగు గళ్ల చొక్కా ధరించి ఉన్నాడని రైల్వే హెడ్‌కానిస్టేబుల్ రజిత తెలిపారు. మృతుడి తల తెగిపోయిందని పేర్కొన్నారు. మృతుడి గురించి వివరాలు తెలిసిన వారు నల్లగొండ రైల్వే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

బాలికలపై వివక్ష చూపొద్దు

మర్రిగూడ: బాలికలపై వివక్ష చూపరాదని చింతపల్లి సీడీపీఓ లావణ్యకుమారి అన్నారు. జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా మంగళవారం శివన్నగూడ హైస్కూల్‌లో బేటీ బచావో–బేటీ పఢావో కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. అనంతరం వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు పోలె లింగయ్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మిర్యాల పద్మ, ఉపాధ్యాయురాలు అనురాధ, అంగన్‌వాడీ టీచర్లు విజయశ్రీ, సువర్ణ, అనసూయ పాల్గొన్నారు.

ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవం


పూజలో పాల్గొన్న గ్రామస్తులు

రామగిరి(నల్లగొండ): తిప్పర్తి మండలం వెంకటాద్రిపాలెంలో ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. మాజీ జెడ్పీటీసీ తండు సైదులుగౌడ్ గ్రామస్తులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వార్డు సభ్యుడు పల్లె శేఖర్, ఆలయ చైర్మన్ పల్లె సైదులు, వైస్ చైర్మన్ పల్లె పరశురాములు, పాలడుగు అంజి, పల్లె చిన్న పరుశరాములు, మెరుగు నగేష్, చిన్న లచ్చయ్య, పల్లె జానయ్య, మెరుగు శివలింగం, పల్లె గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ

కట్టంగూర్ : కట్టంగూర్ గ్రామ పంచాయతీ పరిధి మీరసాహెబ్‌గూడెం అంగన్‌వాడీ కేంద్రాన్ని మంగళవారం ఐసీడీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు తనిఖీ చేశారు. విద్యార్థుల బరువు, ఎత్తు, మెనూ, ఆన్‌లైన్ నమోదు విధానాన్ని స్టేట్ కన్సల్‌టెంట్ వీరభద్రు పరిశీలించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శారదాదేవి, అంగన్‌వాడీ టీచర్ శోభారాణి ఉన్నారు.